# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 08 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌ను ఆదరించండి



వివరాలు మెయిన్‌లో...

# ప్రజాసమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను గెలిపించండి



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/ సిద్దిపేట: / హుస్నాబాద్ :** ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను గెలిపించాని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.హుస్నాబాద్ పట్టణంలో ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే 9. 16. 17, 18, వార్డుల్లో సిపిఐ అభ్యర్థులను ఎనగందుల లక్ష్మి నారాయణ, కోయడ కొమురయ్య, గడిపే మల్లేశం, సిరిగిరి కనకవ్వలను గెలిపించాలని చాడ వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం హుస్నాబాద్ అనబేరి సింగిరెడిడ అమరుల భవన్‌లో జరిగిన సిపిఐ అభ్యర్థుల సమావేశంలో సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టంణంలో తాగునీరు సరఫరా, కరెంట్ సమస్యలు, పేదలకు ఇండ్ల స్థలాలు, పక్క ఇండ్లు మంజూరు చేసింది సిపిఐ అని గుర్తు చేశారు. సిపిఐ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. పేదల సంక్షేమం కోరి సిపిఐని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గం కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, జిల్లా సహాయకార్యదర్శి గడిపే మల్లేశం, కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, జాతీయ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షులు గూడ పద్మ, సిపిఐ మండల కార్యదర్శి కుమార స్వామి, నాయకులు అయిలేని మల్లారెడ్డి, జంగ విజయ, కాల్వల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓట్లు మీరెయ్యండి అభివృద్ధి మేం చేస్తాం



### జనగామ, స్టేషన్‌ఘనపూర్‌లో మంత్రి పొంగులేటి
### భారీగా తరలొచ్చిన జనం,హరీష్‌కు నేనే చెప్పులు కొనిచ్చానన్న కొమ్మూరి

**ప్రజాపక్షం/జనగామ /వర్ధన్నపేట:**ఓట్లు మీరే వేయండి, అభివృద్ధి నేను చేసి చూపిస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనవారం జనగామ, స్టేషన్‌ఘనపూర్‌లో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వయించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దొరలు గడీల ప్రభుత్వం కూలిపోయి ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు ఆహర్నిషలు పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఉచిత బస్సు, రేషన్ కార్డుల పంపిణీ, పేర్ల చేర్పింపు, గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇళ్ల నర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. జనగామ నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తే జనగామ పట్టణానికి 600 ఇళ్లు ఇచ్చామన్నారు. అదే విధంగా బిఆర్‌ఎస్ పాలనలో మంజూరు చేసిన 560 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేయకుంటే తామే పూర్తి చేసి డ్రా పద్ధతిలో పంచామనానరు. జనగామకు ఎప్రిల్‌లో అదనంగా వెయ్యి ఇళ్లు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. జనగామ పేరుకు జిల్లా అయినా అనేక సమస్యలు ఉన్నాయని 53/1 సర్వే నెంబర్‌లోని 240 ఎకరాల్లో 18వేల ఇళ్ల నిర్మాణం చేసుకోగా ఇప్పటికీ రెగ్యులరైజేషన్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఎలాంటి హక్కులు లేకపోవడంతో కనీసం బ్యాంక్ వాళ్లు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే అధికారులతో మాట్లాడి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఇటీవల జనగామకు 3.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌నే గెలిపించారని, దొంగ ఓట్లతో గెలిచినట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. ఎంపి ఎన్నికల్లోనూ జనగామ ప్రజలు 42వేల మెజార్టీ ఇచ్చారన్నారు. మీరు ఓట్లు వేసి ఆశీర్వదిస్తే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. ఎవరో ఏదో చెప్పారని నమ్మవద్దని, ఇక నుండి ఇంచార్జీగా ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ద్వారానే అన్ని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.


**దొంగ ఓట్ల పల్లాను నమ్మొద్దు : కొమ్మూరి**

అక్రమంగా సంపాదించిన డబ్బు తెచ్చి దొంగ ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నమ్మొదన్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనూ కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. జనగామలో ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తామన్నారు. జనగామ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని, అత్యధిక ఓట్లు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

తరువాయి 2లో....

# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్:** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

తరువాయి 2లో....

# తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** రానున్న వేసవిలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని మిషన్ భగీరథ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీఓలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ అధికారులతో తాగునీటి ప్రత్యేక ప్రణాళికకు సమావేశాన్ని నిర్వహించారు.

తరువాయి 2లో....

## 9న ప్రజావాణి రద్దు..కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాపక్షం/ సంగారెడ్డి:సోమవారం (ఈ నెల 9న) నాడు నిర్వహించావల్సిన ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలి పారు. జిల్లా అధికారులు మున్సిపల్ ఎన్ని కల విధులలో నిమగ్నమై ఉన్నందును ఈ నెల 9 (సోమవారం) ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## సమన్వయంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి

ప్రజాపక్షం /వేలేరు : మండలంలోని గ్రామ పంచాయితీ పాలకవర్గం సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని ఎంపిడిఒ లక్ష్మీ ప్రస న్న పలుసూచనలు చేశారు,శుక్రవారం వేలే రు కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో మండలంలోని వివిధగ్రామాల సర్పంచ్లు మండలస్థాయి అధికారులతో పరిచయ కా ర్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని శాలువాల తో సత్కరించారు ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ గ్రామపంచాయితీలను పాలకవ ర్గం సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో తహశీల్దార్ హెచ్ కో మి,మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల అ ధికారులు ఎఇఒ చంద్రమౌళి,వివిధగ్రామా ల సర్పంచ్లు బిల్ల యాదగిరి,జోడుముం తల కిరణ్,మరిజె అనిత,మ నోజ్, అశోక్ ,అరుణ,సాంబయ్య,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## పీచర ఎస్సి కాలనీ వరకు ఆర్టిసి బస్ సౌకర్యం



ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని పీచరగ్రామంలోని ఎస్సీకాలనీవాసులకు ఆర్టీసి బస్ సౌకర్యార్థం శనివారం గ్రామస ర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు ఆధ్వ ర్యంలో బస్ రవాణాను పొడిగించడం జరి గింది.ఈసందర్భంగా అనితనర్సింగారావు మాట్లాడుతూ గతన్నికలలో ఇచ్చిన హామీమే రకు పీచర గ్రామశివారులోని వేములపల్లి వాసులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా గ్రామంలో అంగడిని(సంత)ను కూడా ఏర్పాటు చేశామని అలాగే ఎస్సీ కాలనీవాసులు గ్రామశివారునుండి గాంధీవ రకు నడిచిరావడం ఇబ్బందిగా ఉందని గ్రహించి ఆర్టిసి అధికారులతో మాట్లాడి హనుమకొండ నుండి వేలేరు మీదుగా పీచర గాంధీసెంటర్ వరకు వచ్చే బస్ను ఎస్సీకా లనీ వరకు బస్రవాణాను కలిగించడం సంతోషంగా ఉందని ఈఅవకాశాన్ని కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని తెలి యజేస్తూ గ్రామఅభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో సర్ప ంచ్ అనితనర్సింగారావు,ఉపసర్పంచ్ గుడిక ందుల ప్రశాంత్,వార్డు సభ్యులు ప్రశా ంత్,జగన్,కొలిపాక వెంకటేష్,రాకేష్, శ్రీకా ంత్,మారబోయిన రాజుగౌడ్,కొయ్యడ మ హేందర్,మాజీకోఆప్షన్ సభ్యుడు జాని,ఆ వునూరిశ్యాంకుమార్,ఏలూరి కళ్యాణ్, యా దయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు మీరెయ్యండి అభివృద్ధి మేం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లు ఇప్పిస్తామని, హాస్పటల్లో వైద్యం చేయిస్తామని దొంగ మాటలు చెబుతున్నారని ఆ మాటలు నమ్మి మోసపోవద్దు అ న్నారు. డబ్బులు తీసుకొని ఓట్లు కాంగ్రెస్కే వేయాలన్నారు. ధ ర్మకంచ, అంబేద్కర్నగర్, బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయ వ ద్ద రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లు జరిగాయి. ఈ కార్యక్రమ ంలో ఎంపి చామల కిరణ్కుమార్రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు, జిల్లా అధ్యక్షురాలు లకావత్ దన్వంతి, యూత్ నాయ కులు కొమ్మూరి ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**స్టేషన్ఘనపూర్లో**

స్టేషన్ఘనపూర్ మున్సిపాల్టీ ఎన్నికల ప్రచారంలోనూ పొంగు లేటి శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు. రోడ్ షో నిర్వయించారు. కడియం శ్రీహరి సారధ్యంలో స్టేషన్ఘనపూర్ అభివృద్ది చెందు తుందన్నారు. స్టేషన్ఘనపూర్ను మున్సిపాల్టీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఎంపి కడియం కావ్యను గెలిపించి నట్లు 18 స్థానాలకు 18 కాంగ్రెస్ గెలుపొందాలన్నారు. వరం గల్ ఎంపి కడియం కావ్య, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

**వర్దన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..**

వర్ధన్నపేటలోని 12 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలి పించాలని, అభివృద్ధి చేసే బాధ్యత మాదే నని పట్టణ ప్రజలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు కోరారు. శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి 4,5,6,డీసీతండా దుర్గమ్మ , 1,2,3,9,10 సంబంధించి అంబేద్కర్ సెంటర్ నందు, 7,8,11,12 సంబంధించి ఫిరంగిగడ్డలో వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే విశ్రాంత అధికారి కేఆర్ నాగరాజు రోడ్డు షో, కార్నర్ మీటింగ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ,సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లా ఇన్చార్జి మంత్రిగా వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించే బాధ్యత నేనే తీసుకుంటానని తెలిపారు. ముఖ్యంగా మున్సిపా లిటీలో కలిసిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తన సొంత డబ్బులతో ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయిస్తానని మాట ఇవ్వడం జరిగిం దని అన్నారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ముఖ్య మంత్రి రేవంత్ నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మున్సిపా లిటీలలో సీసీ రోడ్లు డ్రైన్లు వేసుకున్నామని,మౌలిక సదుపా యాలు కల్పించుకున్నామని,అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కారించుకుందామని తెలిపారు.అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుందని,రాష్ట్రంలో ఇంకా మూడు విడ తాలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అన్నారు. ప్రజలందరూ ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలిచి హస్తం గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి, వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు. చివరగా ప్రజలందరికీ చెప్పేదే ఒకటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వానికి మద్దతు తెలిపితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి కాని వాళ్ల ప్రతిపక్ష నాయకులు ఇది ఇస్తా అది ఇస్తా అని చెప్పి మాయమాటలు చెప్తారు అలాంటి ప్రలోభాలకు లొంగకుండా అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ప్రజ లను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లా డుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయ డమే నా ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హసన్ పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు.తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకా శాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ పసునూరి దయా కర్, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్య క్షుడు మైస సురేష్, తో 12వార్డుల అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

వేసవిలో తాగునీటి సరఫరా కి సంబంధించి యాక్షన్ ప్లాన్ గురించి మిషన్ భగీరథ ఇంట్రా ఇఇ గాయత్రి , ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎంపీడీవోలు, ఎంపీ ఓ లతో సమీక్షిం చారు.మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ శాఖల ఆధ్వ ర్యంలో తాగునీటి కల్పనకు తీసుకుంటున్న చర్యలు, గతే డాది తాగునీటి సమస్యలు ఎక్కడైనా తలెత్తాయా, అందుకు ఎలాంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు, మొత్తంగా జిల్లాకు ఎంత నీటి సామర్థ్యం అవసరమవు తుంది, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా కి సంబంధించి పరిశీలించే వివిధ అంశాలపై నివేదికను మిషన్ భగీరథ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి త్వరగా అందజే యాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి నీరు వస్తుందా లేదా అనేది తనిఖీ నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్లు, వలసలు నివసిస్తున్న కాలనీలకు తాగునీటి సరఫరా జరగాలన్నారు. గ్రామాలలో తాగునీటి కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని భాగస్వామ్యులను చేయాలని ఎంపీడీవోలు, ఎంపిఒలను ఆదేశించారు. గ్రామపంచాయతీ లలో తాగునీరు, పారి శుద్ధ్యం, విద్యుత్ దీపాల సదుపాయాలు, నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవో, ఎంపీవోలను ఆదేశించారు. జిల్లాలోనిగ్రామపంచాయతీ లలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డిఓ , ఎంపీడీవోలు, ఎంపిఓలు, మిషన్ భగీరథ డిఇలు, ఎఇలు, పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా

### సంగారెడ్డిప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ డి తిరుపతి రెడ్డి

ప్రజాపక్షం/ సంగారెడ్డి: ప్రభుత్వ ఐటిఐ సంగారెడ్డి ఆధ్వర్యంలో ప్ర ధానమంత్రి జాతీయ శిక్షణ మేళా ను 09.02.2026 తేదిన ఉద య ం 10.00 గంటల నుండి ప్రభుత్వ ఐటిఐ సంగారెడ్డి ప్రాంగణంలో నిర్వహించబడుచున్నది. ఈ మేళాలో వివిధ రంగాలకు చెందిన 10 ప్రముఖ పరిశ్రమలు పాల్గొని ఐటిఐలో శిక్షణ పొందిన ,శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ పథకం కింద శిక్షణ అవకాశాలు కల్పించనున్నాయని సంగారెడ్డిప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి తిరుపతి రెడ్డి తెలిపారు .ఈ మేళా ద్వారా అభ్యర్థులకు పరిశ్రమలతో నేరుగా అనుసంధానం ,ప్రాక్టికల్ అనుభవం, ఉపాధి అవకాశాల పెంపు లభించనున్నాయి .అర్హులైన అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లు ,జిరాక్స్ ప్రతులు ,రెజ్యూమ్తో తప్పనిసరిగా హాజరై ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలిసిందిగా సంగా రెడ్డిప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి తిరుపతి రెడ్డి కోరుతున్నారు. .

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ లకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలిం చారు.ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎక్కడ లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలి పారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బం దీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నియ మితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా,ముని సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యా లయ డిఏఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాపక్షం/ సంగారెడ్డి:నేరాలను అదుపు చేయడానికి ప్రత్యేక ప్రణా ళి కను వేస్తూ నేరాలను నియంత్రించడానికి జరిగిన నేరాలను నివృత్తి చేయడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ సిసి టీవి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా వి స్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని హద్నూర ఎ స్ఐ సుజీత్ తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు తేది 07.02.2 026 న్యాల్కల్ మండలం చాల్కి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 12 సిసీ కెమెరాలను జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ ప్రారంభించడం జరి గిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో భద్రతను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో సి సి టీవి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సిసి కె మెరాలు నేరాలను నియంత్రించడంలో ప్రజల భద్రతను పెంపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తాయని డిఎస్పీ తెలిపారు. జహీరాబాద్ రూరల్, సర్కిల్, సిఐ హన్మంతు , చాల్కి గ్రామ సర్పంచ్ ,గ్రామపె ద్ద లుప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన మోదీ ప్రభుత్వం

ప్రజాపక్షం/ వరంగల్ : బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి దేశాని కి స్వతంత్రం వచ్చిన భారత ప్రభుత్వంలో కార్మిక సంఘాల పోరాటాలు ఫలితంగా 29 కార్మిక చట్టాలను 1930 నుండి 1950 వరకు కార్మికులకు సంక్షేమం కోసం చట్టాలను సాధిం చుకుంటే నేడు నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వం కార్మిక సం క్షేమ చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నూతన నా లుగు లేబర్ కోడ్ లు తేవటం దురదృష్టకరమని ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి తళ్ళపెల్లి జాన్ పాల్ అన్నారు. వరం గల్ పట్టణంలోని మిల్స్ కాలనీ సామిల్ టింబర్ డిపోలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్లను సామిల్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల వలన దేశంలో కార్మి కులకు ఉద్యోగులకు ఎంతో భద్రత ఉన్నదని, పరిశ్రమలు అధి పతులకు మానవ శ్రమను దోపిడీ చేయకుండా వారు చేస్తున్న పనికి సరైన వేతనము హక్కులను కల్పించడమే ధ్యేయంగా ఉ న్న చట్టాలతో ఈనాటి వరకు కార్మిక వర్గం సంతోషంగా ఉం దని, కార్మిక శక్తిని బలహీనపరిచేందుకు నూతనంగా నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు . వేతనాలు కూడా 2019, పారిశ్రామిక సంబం ధాలు కోడ్ 2020, సామాజిక భద్రత కూడా 2020, వృత్తి భద్రత ఆరోగ్యం పని పరిస్థితులు కోడు 2020, అనే నాలుగు కోడ్ల పేరుతో సరికొత్త నిబంధనలు తీసుకువచ్చిందని, దీని వల్ల కార్మిక వర్గం మొత్తం కూడా రానున్న రోజులలో నష్టాలు పాలు కావటం ఖాయమన్నారు. తక్షణమే కోట్లాదిమంది కార్మిక వర్గం 29 కార్మిక చట్టాల వలన జరిగే ప్రమాదాన్ని గ్రహించి మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలన్నారు. స్వామి, యాకూబ్, భిక్షపతి, బండి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంతో రైతులకు భరోసా

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మొక్కలు పెంచుకునే రైతులకు మూడు సంవత్సరాల పాటు సంరక్షించుకునేందుకు కావలసిన భరోసాను ఉపాధి హామీ పథకం అందిస్తుందని ఎంపీడీవో మాలోత్ రాజు అన్నారు. మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో రైతు బైరెడ్డి భగవాన్ రెడ్డి హార్టికల్చర్ ద్వారా తీసుకున్న మొక్కలను పెంచుతుండగా శనివారం ఎంపీడీవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సొంత పొలాల్లో మామిడి, జామ, నిమ్మ, సపోట వంటి పండ్ల తోటలను నాటుకోవడానికి వాటిని 23 ఏళ్ల పాటు సంరక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా వేతనం అందిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు మొక్కలను ఉపాధిహామీ పథకం నుండి ఎస్టిమేషన్ వేసుకొని సాంక్షన్ చేసుకొని పెంచుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న పథకాలను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మామిడి మొక్కలు పెంచుతున్న రైతును అభినందించారు.

## జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్‌కి మాతృవియోగం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ తల్లి మల్లమ్మ అనారోగ్యం తో శుక్రవారం రాత్రి మృతి చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు శనివారం ఉదయం వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ గిరిబాబు జర్నలిస్ట్ రాజు వద్దకు చేరుకొని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజు తో మాట్లాడి మల్లమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంట ఆర్ ఐలు సుధాకర్, రమేష్, తదితరులు ఉన్నారు.

## పాకాల పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని పాకాల ప్రాథమికోన్నత పాఠశాలకు కంప్యూటర్లను బహుకరించారు. శనివారం హెచ్ఎం సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న రాపాక స్వాతి నాగరాజు పాఠశాలకు కంప్యూటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతి నాగరాజు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరింత అందిపుచ్చుకోవడానికి ఉపయోగపడే సాధనమైన కంప్యూటర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అయిన సుధామూర్తి ఆశయం మేరకు కంప్యూటర్లు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు కంప్యూటర్లను ఉపయోగించుకుని చక్కటి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాను చందర్, పరుశరాములు, రవీందర్, రిదా నౌషిన్, టీజీఆర్ఎస్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమన్వయంతో మెరుగైన సేవలందించాలి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ అప్పయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య శనివారం పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం అవుట్ రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో 44 మంది పిల్లలకు గర్భిణీ స్త్రీలకు 62 డోసుల వివిధ రకముల వ్యాక్సిన్ ఇచ్చినట్లు ఆయన గుర్తించారు.ఈసందర్భంగా అక్కడ అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను, వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన అవసరమైన వైద్య సేవలు అందించడం మనందరి బాధ్యత అని, ఇటీవల సిబ్బంది మధ్య తరచుగా అంతర్గత విభేదాలు తలెత్తుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అవన్నీ విడనాడి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సిబ్బంది సమన్వయ తో పనిచేయాలని, సమయపాలన పాటించాలని, తమ విధులను సక్రమంగా నిర్వర్తించని వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అవసరమైతే వారికి స్థాన చలనం తప్పదని ఆయన హెచ్చరించారు. గర్భిణీ స్త్రీల నమోదు,వారికి 4 చెకప్ లు , ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి ప్రోత్సహించడం ప్రసవానంతరం వారికి తగిన ఫాలో సేవలు అందించాలని ఆయన సూచించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతిని వివరించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని రామన్నపేటలో బిఎల్ఓ. పనితీరును ఆయన పరిశీలించారు.

## వెలమలపై చేసిన వ్యాఖ్యలకు సిఎం క్షమాపణ చెప్పాలి

### వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/హనుమకొండ :** రేవంత్ రెడ్డి వెలమల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే వెలమలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి డీఆర్ వై.వీ. గణేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. బాధ్యత గల పదవిలో ఉండి ఒక కులాన్ని టార్గెట్గా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధిస్తే తెలంగాణ ప్రజలందరూ జాతిపిత అని గర్విస్తుంటే రేవంత్ రెడ్డి ఓర్వలేక పోతున్నారని అన్నారు. కేసీఆర్ జాతిపిత అయితే రేవంత్ రెడ్డి బూతుపిత అని అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఒక కులాన్ని టార్గెట్ చేయడం మానుకొని ఇప్పటికే చేసిన వ్యాఖ్యలకు వెలమ కులానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కాకుల మర్రి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సిద్ధారి స్వామి రావు, వెలమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఇ- టెక్నో పాఠశాలలో 15వ వార్షికోత్సవ సంబరాలు




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఆర్బిట్ ఇటెక్నోపాఠశాలలో15వ వార్షికోత్సవ (అభ్యుదయ2026) వేడుకలు ఘనంగా నిర్వహించారు.హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామపరిధిలోని ఆర్బిట్ ఇ టెక్నోపాఠశాల 15వవార్షికోత్సవ(అభ్యుదయ2026) వేడుకలు ఫౌండర్, చైర్ పర్సన్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రమా రావి, మోటివేషనల్ స్పీకర్ గూడల్లి. శివప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని, బాల బాలికలు అందరూ సమానమే అని, పిల్లలందరూ తల్లిదండ్రులు చక్కటి రాత కలగాలని, రామకోటి రాయాలని, అందరికీ ఓపిక ఉండాలని, ఎదుటివారికి సహాయం చేసే స్వభావం ఉండాలని, సోషల్ మీడియా వల్ల విద్యార్థుల పైన చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులు ఎలా కష్ట పడుతున్నారో వివరించారు.ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు ఉపన్యాసాలతో, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిరమిడ్స్, పాటలు, డ్యాన్సులు, పరేడ్ స్కిట్( నాటకాలు)లలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారిక రెడ్డి ,అకాడమిక్ ఇన్చార్జి వాసుదేవ రెడ్డి, మధుకర్, సారంగపాణి , జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, రాహుల్ రాజ్, అశోక్ రెడ్డి, మహేష్, చంద్రమోహన్, మురళీకృష్ణ, వహీదా బేగం, షర్మిల, స్వర్ణలత, రసజ్ఞ, రూపా దేవి, శ్వేతా రెడ్డి ,శ్వేత, ప్రవళిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

**ప్రజాపక్షం/కాజీపేట :**రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేస్తూ కాజీపేట రైల్వే స్టేషన్ ముందు శనివారం సిఐటియు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ హాజరయ్యారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తున్నది అన్నారు. ప్రైవేట్ రైలు కేవలం ఆదాని, అంబానీల లాంటి కార్పొరేట్ల కోసమే, వారి లాభాల కోసమే తీసుకొస్తున్నది అన్నారు.ఇప్పటికే అనేక రైల్వే స్టేషన్లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించిందన్నారు. దీనివల్ల రైల్వే ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నది అన్నారు. రైల్వే స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు విపరీతంగా పెంచేసి ప్రయాణికులను దోచుకుంటున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ మండల నాయకులు రొంటాల కోటి, కొట్టే మల్లయ్య, రామంచ సారంగపాణి, ఓరుగంటి సాంబయ్య, సంటి రవి, జంపాల రమేష్ మేకల లలేందర్, సరోజ, రాజేశ్వరి, లలిత రామా వెంకటస్వామి,మరియా మరియా కొమురక్క, రాజయ్య, మల్లేశం పాల్గొన్నారు.

## గోపాలమిత్ర ఫెర్టిలిటీ క్యాంప్

**ప్రజాపక్షం/కమలాపూర్:**మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ, శనిగరం పశు వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో గోపాలమిత్ర ఫెర్టిలిటీ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాల్‌పూర్ గ్రామ సర్పంచ్ మామిడాల కళ్యాణి అశోక్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపు ను ప్రారంభించారు. 106 పశువులకు వైద్యులు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. గర్భకోశ వ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు, ఎదకురాని పశువులకు వైద్యం నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ, బాహ్య పరన్నజీవుల నివారణకు పిచికారీ మందులు, కోళ్ళ మందులు అందించారు. గ్రామానికి ప్రత్యేక క్యాంపు నిర్వహించిన వైద్య బృందానికి గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు శనిగరం పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవన్ మజుందర్, డాక్టర్ వి. విక్రమ్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కుమార్, చక్రపాణి ఎండి. సాధిక్, రైతులు పాల్గొన్నారు.

## నేడు పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల ముఖ్య సమావేశం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రారంభమైన 195556 బ్యాచ్ నుండి ప్రస్తుత 202526 బ్యాచ్ వరకు గత 70ఏళ్ళుగా కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు, పనుల బాధ్యతల స్వీకరణ వంటి కీలక అంశాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకునటకై ఆదివారం ఉదయం 10గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని పూర్వ విద్యార్థుల సంఘం కార్యాలయంలో ముఖ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ సకాలంలో హాజరై సలహాలు, సూచనలు తెలియజేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈవీ శ్రీనివాస్ రావు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు.

## వరంగల్ మున్సిపల్‌ను కలిసిన నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ను హనుమకొండ సాయిబాబా మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిర విశేషాలతో రూపొందించిన పాకెట్ క్యాలెండర్2026 ను కమిషనర్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయిబాబా మందిరంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఒక గురువారం కుటుంబ సమేతంగా సాయిబాబా మందిరాన్ని దర్శించి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు.

## ఎంజెపి విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పురస్కారాలు



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ పరిధిలోని ఎంజెపి బాలికల తిమ్మాపూర్ శాఖ గురుకుల విద్యాలయంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు ఎంజెపి గురుకుల పాఠశాల తిమ్మాపూర్ శాఖ పదవ తరగతి చదువుతున్న 77 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ టెస్టులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచుతాయని వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలుగు తీయడానికి ఉపయోగపడతాయని తెలుపుతూ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి బహుమతులు అందించిన గంగిశెట్టిమధురమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఏ సిరి, కే దివ్య, కే అనన్య, కె హర్షిని, వైస్ శ్రావణి, ఏ నిహారిక పి హాసిని వి దీక్ష జి భవ్య ఈ వైష్ణవిలను ఉపాధ్యాయ బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రీ విల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ఫ్రీ విల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఈవో పి నర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను గ్రామంలో ఫ్రీ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవర్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వినయ్, చైర్ పర్సన్ మానస, అడ్వైజర్ బాబు, ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, శోభారాణి, కోశాధికారి , ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసం కల్నల్ డాక్టర్ భిక్షపతి సతీమణి

**ప్రజాపక్షం/జనగామ :** దేశ సేవలో పాల్గొని కల్నల్‌గా, డాక్టర్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ మాచర్ల బిక్షపతి సతీమని స్వరూప మాచర్ల జనగామ పట్టణ ంలోని 16వ వార్డు నుండి పోటీ చేస్తున్నారు.



డాక్టర్ కల్నల్ బిక్షపతి బహుజన వాదంతో పనిచేయడంతో పాటు అనేక సభలు,సమావేశాల్లో పాల్గొని సమస్యల పరిష్కారాలపై మాట్లాడారు, చర్చించారు. ఆయన ప్రభుత్వ హాస్పటల్‌లో డాక్టర్‌గా పని చేస్తుండడంతో ఆయన సతీమనిని పోటీలో ఉంచారు. 16వ వార్డు బిజెపి అభ్యర్థిగా బరిలోకి దింపగా అక్కడి సమస ్యలపై అధ్య యనం చేసిన మాచర్ల స్వరూప మున్సిపాల్టీ నుండి పరిష్కారం అయ్యే సమస్యలను ప్రజలకు వివరిస్తున్నారు. వినూత్నంగా ప్రచా రం చేస్తూ ప్రజల మెప్పు పొందుతున్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండడంతో ఆపటు తమ హాస్పటల్ నుండి వైద్యం అందించడం, యువత గ్రూప్స్ పరీక్షలకు స్టడి మెటీరియల్ ఇవ్వడం, అగ్నిపథ్ ద్వారా ఆర్మీలో చేరడానికి శిక్షణ, కాలనీలో సమ స్యలను పరిష్కరించడం, ఆడపిల్లలకు ఉచిత కరాటే ఇప్పించడం వంటి అనేక అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. 16వ వార్డుల్లో మాచర్ల స్వరూపను ప్రజలు ఆదరించడంతో పాటు మిలటరీలో పనిచేసిన వారికి భోజనం పెట్టిన, చదువుకున్న వ్యక్తిగా ఆమెను ఆదరిస్తున్న పరిస్థితి ఉంది.

# అన్యాక్రాంతమైన పురాతన దారికి ఎట్టకేలకు మోక్షం

### రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పాత నక్షా దారిపై హద్దులు ఏర్పాటు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో అన్యాక్రాంతమైన పురాతన కాలం నాటి రహదారికి సరస్వతి అంత్య పుష్కరాల పుణ్యమా అని ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశాల మేరకు కన్నెపెల్లి అంతర్ రాష్ట్ర వంతెన జాతీయ రహదారి నుండి మధునపోచమ్మ చెట్టు మీదుగా ఎయిర్టెల్ టవర్ వరకు కాళేశ్వరం గ్రామంలోకి వెళ్ళే పురాతన నక్షా గొలుసు రహదారి అన్యాక్రాంతం చెందడంతో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం పనులకు హద్దులు ఏర్పాటు చేసారు. కాళేశ్వరం క్షేత్రం అభివృద్ధి చెందని పురాతన కాలంలో కాళేశ్వరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి అప్పటి మహదేవపూర్ బ్లాక్ కేంద్రానికి ఇట్టి ప్రధాన రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తుండేవారు. కాళేశ్వరం క్షేత్రం క్రమేపీ అభివృద్ధి చెంది నూతన రహదారులు ఏర్పడ్డాయి.దీనిలో భాగంగా పాత దారి కాస్తా మరుగున పడటంతో ఈ రహదారి అన్యాక్రాంతానికి గురి చెందింది. ఈ సందర్భంగా పోలీసుల సహకారంతో పాత నక్షా రహదారిని పునరుజ్జీవం కొనసాగించే క్రమంలో రెవిన్యూ అధికారులు హద్దులు నిర్ణయించడం పట్ల పలువురు స్థానికులు, రైతుల నుండి హర్షం వ్యక్తమవుతుంది. కాగా ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ,మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సాయిలు, ఏఈ సతీష్, మహదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ పరిశీలకులు, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, మెట్ పల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, కాళేశ్వరం ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వీపీవో శ్యామ్ తదితర రైతులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వయించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సమర్ధవంతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వయించడం కోసం శనివారం పిఓలు, ఎపిఓలతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వయించి అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్లకు మౌళిక వసతులు, శాంతియుత వాతావరణం, పోలింగ్ నిర్వాహణ, ఎన్నికల నియమావలి ఉల్లంగ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వార్డుల వారిగా క్రమబద్ధంగా కౌంటింగ్ నిర్వహణ, ప్రారంభ, తుది కౌంటింగ్ విధానం, సందేహాస్పద బ్యాలెట్ పేపర్ల పరిశీలన, రీకౌంటింగ్‌కు సంబందించిన నిబంధనలు ఫలితాల ప్రకటన విధానం వంటి అంశాలను తెలియజేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు తన బాధ్యతను పూర్తి అవగాహనతో తూచా తప్ప పాటించాలన్నారు. ఆ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘనపూర్‌లో కౌంటింగ్ కేంద్రం పరిశీలన**

స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్ శనివారం పరిశీలించారు. కౌంటింగ్ హాల్ ఏర్పాటు, అమరిక, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సిసిటివి పర్యవేక్షణ, ప్రవేశ నిష్క్రమన మార్గాలను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి పారదర్శకతతో కౌటింగ్ నిర్వయించాల్సి ఉంటుందన్నారు.

# జనరల్ స్థానాలలో బిసిలను గెలిపించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** మున్సిపల్ ఎన్నికలలో బిసిలకు ద్రోహం చేస్తున్న రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ లో బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బిసి జిల్లా నాయకులు చంద్రశేఖర్, చెరుకల రాజు, నారాయణతో కలిసి ఆయన మాట్లాడుతూ బిసిల పోరాటాల ఫలితంగా స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ విడుదల చేసిన జీవోనెంబర్ 9 పై హైకోర్టుకు వెళ్లి రద్దు చేయించిన బిసిద్రోహి రెడ్డి జాగృతి సంస్థకు చెందిన మాధవ రెడ్డికి మేడ్చల్ జిల్లా చింతలపల్లి మున్సిపాలిటీలో 10వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ టికెట్ ఇవ్వడం బిఆర్ఎస్ నిజస్వరూపం బయట పడిందన్నారు. గతంలో 33శాతం ఉన్న బిసి రిజర్వేషన్లు 23శాతం తగ్గించిన బిఆర్ఎస్ 42 శాతం రిజర్వేషన్లకు అమలు జరగకుండా కోర్టుకు వెళ్లిన మాధవ రెడ్డికి బి ఫామ్ ఇవ్వడంతో బిఆర్ఎస్ చిత్త శుద్ధి ఏమిటో అర్థమైందన్నారు. దేశంలో ఎవరు అడగకుండానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చిన బిజెపి, తెలంగాణ శాసనసభ బిసి బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపించిన వాటిని ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా బిసిలకు చేసిన ద్రోహాన్ని ఎవరు మర్చిపోరన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసిలకు ఇచ్చిన హామీలను అమలు జరపకుండా, బడ్జెట్లో నిధులు కేటాయించకుండా, కేటాయించిన వాటిని కూడా విడుదల చేయకుండా చేస్తున్నఅన్యాయాలను బిసిలు గమనిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో జరుగుతున్న మున్సిపాలిటి,కార్పొరేషన్ ఎన్నికలలో డబ్బు మద్యం ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బిసి వ్యతిరేక పార్టీల అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. జనరల్ స్థానాలలో బిసి అభ్యర్థులను, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడే ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులను, వ్యక్తులను గెలిపించాలన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఈదురు యాకయ్య, ఈదునూరి స్వామి, గిద్దె యాకయ్య, గిద్దె సోమయ్య, గిద్దె అంజయ్య, మాడిపెల్లి కుమార్, యాకన్న, అశోక్, ప్రవీణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను ఎంపిడిఓ కిషన్, తహసీల్దారు శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్, సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయుడు గారే కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ఐ మండల ఆర్గనైజ్ కమిటీ అధ్యక్షులు పిడి కొమ్ము శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, వీరభద్ర శర్మ, పీడిలు నాగరాజు, సమ్మయ్య, అన్వర్, నరేష్, సందీప్, రామమూర్తి, రమేష్, సురేందర్, పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశ వ్యాప్తంగా సమ్మెకు సంబంధించిన కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియూ) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, ఔట్‌సోర్సింగ్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగరపు బాబు, జన్ను ప్రకాష్, సింగరపు కృష్ణ, ఎస్ శ్యామ్, బొజ్జ రాజు, ఆర్ సాంబయ్య, జలగం కుమార్, ఆర్ బిక్షపతి, కొమ్ముదాసు, బొజ్జా సతీష్, ధనలక్ష్మి , రాధ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీ చెర్ పర్సన్ అభ్యర్థిగా పెండెం శ్రీ లక్ష్మీరామానంద్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా పెండెం శ్రీ లక్ష్మిరామానంద్‌ను శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించారు. మున్సిపాలిటి ఎన్నికల ప్రచారం శనివారం 25వ వార్డులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ పెండెం కట్టయ్య కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని, వారిని సేవలను గుర్తించి పార్టీ కట్టయ్య వారసులకు నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించడం జరిగందన్నారు. ప్రజలు ఆదరించాలన్నారు.

# ప్రతీ అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. నర్సంపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శనివారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం జెడ్పిసెకండరీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కుమార్ ప్రచారం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్‌లో భాగంగా 28వ వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ సిపిఎం బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కుమార్ ల కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఆదరించి నన్ను గెలిపిస్తే కార్మిక సమస్యలు పరిష్కరిస్తానని ప్రవీణ్ ఓటర్లను అభ్యర్థించారు. సిపిఐ అభ్యర్థుల ప్రచారంలో ప్రజాదారణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ ఎల్వల సరిత మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుచరిత, శ్రీకళ, హెచ్ఇఓ నాగరాజు, ఎఎన్ఎం విజయ, స్వరూప, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## దినపత్రిక డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని సిఐ కార్యాలయం, గ్రామపంచాయితీ కార్యాలయంలో దినపత్రిక 2026 సంవత్సర నూతన డైరీని సిఐ వెంకటేశ్వర్లు శనివారం ఆవిష్కరించారు. అనంతరం సిఐ వెంకటేశ్వర్లు, సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటివని ప్రజల సమస్యలు పరిశ్కరించే దిశగా జర్నలిస్టులు పనిచేయాలని అన్నారు. ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పత్రికలు పని చేసి సమస్యలు పరిశ్కరించే దిశాగా ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, కార్యదర్శి కల్పన, పాత్రికేయులు శివకుమార్, మీర్జా ముబీన్, చిటికేసి శ్రీనివాస్,వార్డు సభ్యులు గడ్డం స్వామి, సల్లబూగ సమ్మయ్య, రాముల పాల్గొన్నారు.

## జిఒ నెం3ని పునరుద్ధరించి ఏజెన్సీ డిఎస్‌సి ప్రకటించాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సిని ప్రకటించాలని దానికి అడ్డుగా ఉన్న నెం3ని రివైవ్ చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ అన్నారు. పస్రాలో దుగ్గి చిరంజీవి అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల ఆబ్సెంటిజం తగ్గించి ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి గిరిజన విద్యా స్థాయిని పెంచడమే పరమావదిగా ఏర్పడిన జిఒ నెం 3ని రద్దు చేసి బిజెపి ప్రభుత్వం ఆదివాసి యువత అభివద్ధికి అడ్డుకట్ట వేసిందని ఆదివాసి యువత అభివృద్ధికి అడ్డుకట్ట వేసిందని నిరుద్యోగులకు ఇదొక శాపమని అన్నారు. అలాగే బిఆర్‌ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా జిఒ నెం 3ని రివైవ్ చేసేలా ప్రయత్నించలేదన్నారు. ఐటిడిఎలు కూడా స్వతంత్రం పని విధానాన్ని మరిచి ప్రజా ప్రతినిధుల అడుగుజాడల్లో నడవడం అవివేకమని అన్నారు. ఇకనైనా ఐటిడిఎ పాలక మండలి ఏజెన్సీ డిఎస్‌సి పట్ల చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ రంగంలోనైనా ఆదివాసులకు ఇతరులకు వ్యత్యాసంలో చాలా తేడా ఉంటుందని ఆ వ్యత్యాసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరువకూడదని అన్నారు. ఏ కారణంతో జిఒ నెం 3ని రద్దు చేశారో అది అసంబంధ్ధమైనదని జిఒ నెం 3ని తిరిగి పొందడానికి ఆదివాసిలు పూర్తిగా అర్హులని అన్నారు ఏజెన్సీ డిఎస్‌సి ప్రకటన వెలువడకుంటే వేలాది మంది నిరుద్యోగుల నినాదాలతో ఐటిడిఎ లు దద్దరిల్లుతాయని ఏటూరునాగరం భద్రాచలం ఊట్నూర్ ఐటిడిఎ ల ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ జిల్లా సహాయ కార్యదర్శులు కుర్సం చిరంజీవి, అల్లెం అశోక్, కోరం చిరంజీవి, ఉపాధ్యక్షులు ఊకె ప్రభాకర్, తోలేం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ముస్లింలను విస్మరించిన ప్రతిపక్షాలు



**ప్రజాపక్షం/కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ముస్లీం మైనార్టీలకు ఇవ్వకుండా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ విస్మరించాయని బిజెపి కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ కుసుమ సతీష్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో బిజెపి మండలాధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కుసుమ సతీష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పంగా బిఆర్‌ఎస్ మార్చిందని, వారిని బూచీగా చూపి అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు హామీలను అమలు చేయలేదన్నారు. కేసముద్రంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి బిజెపికీ అవ్వకాశం ఇవ్వాలని కోరారు. సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే పార్టీలు ఎన్నికల్లో మాత్రం ముస్లీం వర్గాలకు అవకాశమివ్వకుండా వారిని ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని, కానీ బిజెపి ఎప్పుడూ సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదాన్ని నిజం చేసింది. బిజెపి ముస్లిం వ్యతిరేకి అనే తప్పుడు భావాన్ని సమాజం తిరస్కరించిందని, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందని ద్రాక్షలానే మిగిలాయని, ప్రజా అభివృద్ధి, సంక్షేమానికి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల కమలం గుర్తుకు ఓటు వేసి అధిక మేజారీటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నర్సింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌లాల్, లీగల్ సెల్ అధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్, మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డు అభివృద్ధి నా బాధ్యత

### గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పదో వార్డు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పదో వార్డులో సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి మంజుల మాధవరావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కూడలిలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదో వార్డ్ పుల్లూరి రామయ్య పల్లె అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నా దూతగా నిలబెడుతున్న పుల్లూరి మంజుల మాధవరావును కౌన్సిలర్‌గా అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఇక్కడ స్థానికులు కాకుండా స్థానికేతరులే పోటీ చేస్తున్నారని, అలాంటి వారికి అవకాశం ఇస్తే మీకు అందుబాటులో ఉండదని అన్నారు. స్థానికంగా ఉన్న నాయకున్ని గెలిపించుకుంటే మీకు అందుబాటులో ఉండి సేవకుడుగా పనిచేస్తాడని తెలిపారు. పుల్లూరు రామయ్య పల్లె లో ఉన్న సిసి డ్రైనేజీలు, విద్యుత్తు స్ట్రీట్ లైట్లు పారిశుద్ధ్య పనులను దగ్గరుండి మీకు చేపిస్తాడని అన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పుల్లూరి మంజుల మాధవరావు హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓటర్లను అభ్యర్థించారు.

## సిఎం పర్యటనకు అధికారులు సమన్వయంతో పని చేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో నేడు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సిఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవరావ రెడ్డి సూచించారు. ఆదివారం జరగబోయే సిఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ తో కలిసి సిఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవరెడ్డి పరిశీలించారు. శనివారం రేగొండ మండలం కొడవటంచలో పర్యటించి సిఎం రేవంత్ రెడ్డి పర్యటించే హెలిప్యాడ్, ఆలయ ప్రాంతాలతో పాటు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసిన గెస్ట్ హౌస్ లను పరిశీలించి అక్కడి నుండి ఘనపురం మండలం చెల్పూరు పరిధిలోని వేయి క్వార్టర్స్ ఎదురుగా జరుగనున్న బహిరంగ సభ ప్రాంగణం, హెలిప్యాడ్‌లను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవా రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కోటంచ దేవస్థానంలో పూజ కార్యక్రమం అనంతరం విశ్రాంతి భవనం ప్రారంభిస్తారని, అనంతరం దేవాలయ పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం భూపాలపల్లికి చేరుకొని చెల్పూర్ పరిధిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. విద్యుత్తు శాఖ నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. సభా ప్రాంగణంలో 11 స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు హెలిప్యాడ్ వద్ద నీళ్లు చల్లడం చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలకు స్పెషలిస్ట్ వైద్యులు, సేఫ్ హౌస్, రక్త దాతతో పాటు 108 లు, మూడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ చుట్టూ బెలూన్లు, ఫ్లక్సీలు ఏర్పాటు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్‌డిఓ హరికృష్ణ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తా

### 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అప్పం కిషన్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని మంజూరు నగర్ మహబూబ్ పల్లి బిసి కాలనీ కుందురుపల్లి గ్రామ కాలనీలలో సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి కాలనీల అభివృద్ధి చేస్తానని 9 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి అప్పం కిషన్ తెలిపారు. శనివారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు గ్రామాలుగా ఉన్న ప్రాంతాన్ని మున్సిపల్ పరిధిలోకి చేసి ఏండ్లు గడుస్తున్నా కూడా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి కనిపిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలలో 9వ వార్డులలో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని గత ప్రభుత్వాలు ఏమీ పని కూడా చేయలేదని కేవలం ప్రజల్ని కేవలం ఓటు యంత్రంలా చూస్తున్నారని దుయ్యబట్టారు. కావున కాంగ్రెస్‌కి చేతి గుర్తుపై అత్యధిక మెజార్టీ ఓట్లు వేసి గెలిపించాలని అభివృద్ధి మాత్రమే ఏజెండాగా ప్రజలు గమనించాలని ఓటర్ మహాశయులకి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం కప్ నియోజకవర్గ కబడ్డీలో ద్వితీయ స్థానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** సిఎం కప్ నియోజకవర్గ కబడ్డీ పోటీల్లో మండలకేంద్రంలోని బాలికల కబడ్డీ జట్టు నియోజకవర్గ స్థాయి ద్వితీయ స్థానం పొందినట్లు పాఠశాల పిడి పూర్ణిమ తెలిపారు. శనివారం మంథని పట్టణంలో నిర్వహించిన సిఎం కప్ ఫైనల్ పోటీలు ఎంపిడిఓ,పెద్దపెల్లి డివైఎఫ్‌వై సురేష్, ప్రోగ్రాం ఇంచార్జి పిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మహాదేవపూర్ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థాణం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు మండల ఎంపిడిఓ రవీంద్రనాథ్, విద్యాధికారి పురుషోత్తం రెడ్డి,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా క్రీడాకారులు, కోచ్‌ను అభినందించారు.

## కౌన్సిలర్‌గా గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో బిజెపి కౌన్సిలర్‌గా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధిక సోమశేఖర్ తెలిపారు. శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ర్యాలీ, ఇంటింటి ప్రచారంలో నవ్యతో కలిసి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గస్థాయి సిఎం కప్ పోటీలు స్థానిక గర్ల్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండలం నుండి వాలీబాల్ మెన్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో కబడ్డి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలను ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్న, ఎంపీడీవో చేతుల మీదుగా అందుకున్నారు. మొత్తం 36 మంది క్రీడాకారులు నియోజకవర్గ జట్లకు ఎంపికై జిల్లా స్థాయి సిఎం కప్‌లో పాల్గొనబోతున్నట్లు మండల క్రీడా కార్యదర్శి, కూనూరు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎంపిడిఓ సుమన్ అభినందించారు.

## గిరిజన సంఘం క్యాలెండర్ ఆవిశ్కరణ

**ప్రజాపక్షం/కాటారం;** మండలకేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం డిఎస్పి సూర్యనారాయణ ఆవిశ్కరించారు.ఈ సందర్భంగా దివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ సంస్కృతీ పరిరక్షణ స్వయంపాలన,రాజ్యాంగ హక్కుల కోసం నిరంతరం పోరాటం గిరిజన ఆదివాసీ సంఘం పోరాడుతుందని అన్నారు. ఇతర పేద వర్గాలలో నెలకొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని అందులో భాగంగానే ఆదివాసీ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన క్యాలెండర్ ప్రచురించామని అన్నారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిశ్కరణ చేసిన డిఎస్పి సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజ సంఘం జిల్లా అధ్యక్షుడు పూదుల శంకర్, జిల్లా కమిటీ సభ్యులు మద్దుకూరి శ్రీను, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్‌తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న దాబాను సీజ్ చేసిన అధికారులు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ సమీపంలోని రాజరాజేశ్వరి దాబాను పోలీసులు, మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాల్ దాబా హోటల్‌ను అకస్మీక తనిఖీ చేయగా నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండడంతో కేసు నమోదు చేయాలని టూటౌన్ పోలీసులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ అశ్రీత్‌కుమార్, టూటౌన్ పోలీసులతో కలసి దాబాను అధికారికంగా సీజ్ చేశారు. ఈసందర్భంగా టూటౌన్ ఇన్స్‌పెక్టర్ దాబాబల్లో ఎవరైన అక్రమంగా మద్యం వ్యాపారం చేసిన, సిట్టింగ్ ఏర్పాటు చేసిన, బెల్టు షాపు ఏర్పాటు చేసిన, బెల్టు షాపులు నిర్వహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.



**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించికఠిన చర్యలు తప్పవు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాల్**

**సిద్దిపేట:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై సిద్దిపేట పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాల్ హెచ్చరించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు కేవలం జరిమాన విధించేవారని.ఇ కాని ఇకపై ఈ పెట్టి కేసుల్లో జైలు శిక్ష పడుతుందన్నారు. మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించి,గొడవలు చేయటం, ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎక్కడైన బహిరంగ మద్యపానం జరిగినట్లు గుర్తిస్తే వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

## కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్:**కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ్ల శ్రీకాంత్, ఏఎన్ఎం రేణుక, గౌరీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లలు తమ తల్లిదండ్రులకు కుష్టి వ్యాధి యొక్క లక్షణాలను తెలపాలన్నారు. దద్దుర్లు దురద వివిధ రకాల లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే హాస్పిటల్ ను సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు గణేష్, దశరథ, ఆశ వర్కర్ పుష్పలతో ఉన్నారు.

## 11వ వార్డు నుంచి కృష్ణవేణి జనసేన పార్టీ

శాఖమూరి కృష్ణవేణి యాదగిరి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి శాఖమూరి కృష్ణవేణి యాదగిరి. 11వ వార్డు అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి శాఖమూరి కృష్ణవేణి యాదగిరి. నర్సాపూర్ పట్టణంలో 11వ వార్డు కౌన్సిలర్ గా శాఖమూరి శ్రావణి యాదగిరి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మన మున్సిపాలిటీలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేషా, రాజు, లావణ్య, పావని, పల్లవి, సురేఖ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు అభివృద్ధి కోసం తనను ఆదరించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత సంతోష్ గుప్త పేర్కొన్నారు. శనివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే నిస్వార్థంగా, నిజాయితీగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కష్ట సుఖాలు తనకు తెలుసని స్పష్టం చేశారు. తాగునీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. వార్డులోని పేదల అభ్యున్నతి కోసం ఇప్పటికే వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో పేదల కష్టసుఖాలలో భాగస్వామి అవుతానని, తాను ఆశతో కాకుండా ఆశయంతో ముందుకు వస్తున్నట్లు వివరించారు.

## అప్పు చేయకుంటే... పూట గడవని ప్రభుత్వం అభివృద్ధి ఎలా?

**ప్రజాపక్షం/గజ్వేల్:**ప్రతిరోజు అప్పు చేయకుంటే పూట గడవని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేస్తుందని ఎంపీ ఈటెల రాజేందర్ ఎద్దేవా చేశారు. శనివారం సాయంత్రం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ప్రచార సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు దాటుతున్న పరిస్థితి కుదుటపడలేదని, అంతే కాకుండా రోజురోజుకు ఆర్థిక పరిస్థితి దిగజారుతుండడంతో కేంద్ర నిధుల కోసం మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు విమర్శించారు. అయితే చిన్న చిన్న పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లు ఇవ్వడం లేదని, ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ మంజూరి చేయడం లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం, స్మార్ట్ సిటీల ఏర్పాటు కోసం మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించాలని కోరారు. దేశంలో 12 ఏళ్లు దాటుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ పటిష్ట నాయకత్వంతో దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని, ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తి ప్రతిష్టలు మార్మోగుతున్నట్లు చెప్పారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిశ్రమల పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ దశాబ్దాల తరబడిగా భూములు నమ్ముకొని సాగుచేసు కుంటున్న రైతులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా



తనను కోసినా నయా పైసా అదనంగా ఇవ్వలేనని చెప్తున్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఎందుకు గుప్పించినట్లని నిలదీశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలను ఆదుకోవాల్సిన పాలకులు వారితో రాజకీయం చేస్తుండడం దురదృష్టకరం కాగా, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి చైర్మన్ అభ్యర్థి గాడిపల్లి కళ్యాణి, అభ్యర్థులు పేర్ల సిద్దేశ్వరి శ్రీనివాస్, రొట్టెల శ్రీనివాస్, సల్ల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, ఎలక్షన్ ఇంచార్జ్ ఆకుల విజయ, శాలిని, పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, నాయకులు జశ్వంత్ రెడ్డి, నందన్ గౌడ్, నత్తి మల్లేష్, ప్రసాద్ రావు, లక్ష్మణ్ గౌడ్, ఎల్లు రాంరెడ్డి రెడ్డి, నలగామ శ్రీనివాస్, కుడిక్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దు: పద్మా దేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మెదక్:** కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 24,31,26,27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం చంద్రకళ, (ఆర్కే) శ్రీనివాస్, మ్యాదరి దీపక్ కుమార్, అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్,బండి పూజ నరేష్, ఆరేళ్ళ గాయత్రి మల్లికార్జున్ గౌడ్ నింగమైల కిరణ్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేరినటు చెప్పారు. కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మెదక్ పట్టణంలో



అభివృద్ధి పడక వేసిందని, మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారం లో పార్టి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కవితను అభినందించిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో కొడవటూరు సర్పంచ్ నీల కవిత అద్భుత ప్రతిభ కనబరిచి మహిళా విభాగంలో జరిగిన పోటీలలో ఆమె 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, షాట్ పుట్‌లో మూడవ స్థానం సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీల కవితను ప్రత్యేకంగా కలిసి ఆమె సాధించిన విజయానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఆలయ ఈవో వంశీ, నాయకులు మురళి, పూజారి ఓం నమశ్శివాయ, సిబ్బంది లక్ష్మికాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట



**ప్రజాపక్షం/కొల్చారం:**గ్రామాలలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు పల్లెబాట కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజలకు సులువుగా ఉంటుందని సర్పంచ్ పుట్లగళ్ల యోహాన్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వాడవాడల తిరిగి విద్యుత్ సమస్యలను గుర్తించారు. అవసరమున్న చోట నూతన స్తంభాలను ఏర్పాటు చేసి కేబుల్ వైర్ బిగించడం జరుగుతుందని విద్యుత్ ఏ ఈ హైమద్ అలీ వెల్లడించారు. విద్యుత్ ఏఈ హైమద్ అలీ నీ సర్పంచ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్ల శ్రీనివాస్, సాజిద్ ఖాన్, నయీమ్ బాబా, అరిగే కిష్టయ్య, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయ పోస్టుల రద్దును విరమించాలి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**జిఎం 25ని సవరించాలి సమస్యల పైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుని కలిసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జిఓ.నెం. 25 ద్వారా రేషనలైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టుటకు ముందు జిఓ.25 ను సవరించి విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిని తగ్గించిన తరువాతనే రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలి అని వారు కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ ని క్లియర్ చేయాలి. సిపిఎస్ ఉద్యోగుల విషయంలో డిఏ ఎరియర్స్ ఇన్స్టాల్మెంట్స్ ని విడుదల చేయాలి. రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. పండితే వ్యాయామం ఉపాధ్యాయ పోస్టుల ఉన్నతీకరణలో జీవోలను సవరిస్తూ మళ్ళీ ఎస్జీటీలకు అవకాశం కల్పించాలి. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బంజూరి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్‌జిటియూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట :**సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ అన్నారు. శనివారం ఏడుపాయల క్షేత్రంలో మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టు కోవాలన్నారు. పిఆర్‌సి ను కమిటీని నివేదికను బహిర్గతం చేసి, పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలన్నారు. టెట్ రద్దు అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తామని, జిపిఎఫ్ వెంటనే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఆర్థికపరమైన అంశాలు నెరవేర్చకపోతే, రాష్ట్ర రాజధానిలో ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జలా సిద్దు, రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, దేశ్ భాస్కర్, చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి, ఆర్వీ రామారావు, వెంకటస్వామి, జిల్లా కోశాధికారి మంగ నర్సిములు, సప్న శ్రీ,రేఖ సుజాత, ఉమాదేవి, భాగ్య, సాగరిక, అర్చన, రామచందర్, చక్రవర్తి, నాగిరెడ్డి, ఈగ కృష్ణమూర్తి, పోచయ్య, మెట్టు శేఖర్, నాయన నరేందర్, రాజు, యాదగిరి, కొలవేణు, దుర్గాప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బిక్షపతి, సంతోష్,అల్లం ఆంజనేయులు,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే జాతర పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు తరలివెళ్లిన విద్యార్థులు




**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్ర తరలివెళ్లారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా హైదరాబాద్ వెళ్లారు. గోల్కొండ కోట, నెహ్రూ జూలాజికల్ పార్క్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహేశ్వర్ ఉపాధ్యాయులు అంజగౌడ్, ప్రవీణ్, యాదయ్య, కృష్ణ కాంత్, మోహన్ రావు ఇందిర, నాగరాజు, అనిల్ కుమార్, శ్రవణ్, శ్రీహరి ,రవికాంత్, రజిత, సుభాష్ శోభ శ్రీను, నందిని తదితరులు ఉన్నారు.

## ఆశతో కాదు... ఆశయంతో మీ ముందుకు వస్తున్నా

**ప్రజాపక్షం/గజ్వేల్:**ఆశతో కాకుండా సదాశయంతో వస్తున్న తనను ఆదరించి ఆశీర్వదించాలని ఆరవ వార్డు బిజెపి అభ్యర్థి పేర్ల సిద్దేశ్వరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు సేవలు అందించడమే తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులు పక్కదారి పట్టగా, పట్టణాల అభివృద్ధికి ప్రస్తుతం కేంద్రం అడిగినన్ని నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నిస్వార్థంగా, నిజాయితీగా, సేవలందించే తమను ప్రోత్సహించడం బాధ్యతగా గుర్తించాలని, అయితే ఇప్పటివరకు గజ్వేల్ పట్టణంలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రైల్వే లైన్ ఏర్పాటు, మొక్కల పెంపకం చెప్పారు.

# భూ భారతి రీ సర్వే పై అవగాహన సదస్సు

### ఆర్‌డిఒ జయచందర్ రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటీ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ సర్వే పై అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి, జిల్లా ఏడి కిషన్, ఎమ్మార్వో ఆంజనేయులు,సర్పంచ్ మన్నే కళ్యాణ్ లతో కలిసి పాల్గొని రైతులకు భూ భారతి రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామస్తులంతా అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో కౌశిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ ముదిరాజ్, పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలి...

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం జిల్లాల పునర్విజన చేపట్టి ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగా కరీంనగర్‌లో ఉన్న బెజ్జంకి మండలాన్ని సిద్దిపేట జిల్లాలో కలిపారని అన్నారు.నాటి నుండి నేటి వరకు ప్రజలు అనేక విధాలుగా నిరసనలు ధర్నాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.అప్పటి టిపిసిసి హోదాలో ఉన్నటువంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ఇటీవల జరిగిన సాధరణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి గుండ్లపల్లిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లా కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.స్థానిక ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తనని ఎంఎల్ఏగా గెలిపిస్తే మండలాన్ని కరీంనగర్‌లో కలుపుతానని హామీ ఇచ్చి నోరు మెదపలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.హుస్నాబాద్ ఎంఎల్ఏ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ బహిరంగంగా హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతానని తెలుపుతున్నారు కాని స్థానిక ఎంఎల్ఏ మాట్లాడపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఏ స్పందించి సిద్దిపేట జిల్లాలో కొనసాగుతున్న బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు.లేని యెడలా సిపిఐ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ విద్య



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**కార్పొరేట్ కళాశాలకు దీటుగా అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శనివారం ప్రత్యేక గుర్తింపు కార్డులను ప్రిన్సిపాల్ అందించారు. సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక యూనిఫాం సైతం అందించామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని, ప్రత్యేక ల్యాబ్ మెటీరియల్స్ తో ప్రాక్టికల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో విద్యార్థులకు చూపిస్తూ చదువు నేర్పించడం జరుగుతుందని, రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ఒత్తిడి లేకుండా యోగ, ధ్యానం లను విద్యార్థుల తో చేయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఐడి కార్డులను త్రిబుల్ ఐటీ నుండి వచ్చిన కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ దత్తుచే డిజైన్ చేయించడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, రవీందర్, నర్సింహారెడ్డి, శివకుమార్, స్రవంతి ,శంకర్, ప్రవీణ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి




**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంతో పాటు నిర్వాసిత గ్రామాలలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డితో కలిసి ఆయన ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడారు. పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 20 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా శ్రమించాలని కోరారు. అభ్యర్థులు, పార్టీ నేతలు, కార్యకర్తలు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఇంటి గడప తొక్కుతూ కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేయాలని చెప్పారు. పార్టీ అధిష్టానం ఇక్కడి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. బిఆర్ఎస్ గెలుపుతో కెసిఆర్ గౌరవం మరింత ఇనుమడింప చేసినట్లు అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అభ్యర్థులు వంటేరు గోపాల్ రెడ్డి, నేతి చిన్న సంతోష్ గుప్త, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, గుంటుకు శిరీష రాజు, గంగిశెట్టి చందన రవీందర్, గోలి మమత సంతోష్ గుప్త, పద్మబాయి నర్సింగ రావు, పుల్ల మీన బీరయ్య యాదవ్, ఆరిఫా బేగం, మన్నే రూప వెంకటేష్, కాముని మురళి, కప్ప మమత, బొగ్గుల స్వప్న సురేష్, గుగ్లోతు శివకుమార్, పెద్ది బాలకిషన్, కోట బాపిరాజు, కొలిచెలిమ భవాని, దామరంచ ప్రతాపరెడ్డి, మామిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా చర్యలు తప్పవు

### కలెక్టర్ కె.హైమావతి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థులకు మెనూ ప్రకారం మెరుగైన భోజనం అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. శనివారం మద్దూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించి భోజన వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడతూ, సౌకర్యాలలో లోపం ఉంటే తమదృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్‌టిసి ప్రయాణ ప్రాంగణం స్థలం పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**ప్రజాపక్షం/కొల్చారం:**తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఏడు పాయల వన దుర్గ మాత మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులోని బొడ్డే వద్ద ఆర్టీసీ ప్రయాణం ప్రాంగణం స్థలాన్ని పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ శనివారం ఈనెల 15 నుండి మూడు రోజులపాటు జరిగే ఏడుపాయల జాతర సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హైదరాబాద్ జోన్ కుశ్రుశఖాన్, మెదక్ రీజినలు మేనేజర్ విజయ భాస్కర్, డిప్యూటీ సిపిఎం, ఒరిజినల్ డిప్యూటీ ఆర్ఎంఓ కృష్ణమూర్తి, డిప్యూటీ రీజినల్ ఎండివి రావు, ఈడి కార్యాలయం డిప్యూటీ సిపిఎం శ్రీనివాస రావు, మెదక్ డిపో మేనేజర్ సురేఖ ,పాల్గొని ఏడుపాయల టీ జంక్షన్ ఎక్స్ రోడ్డు జాతర బస్ స్టేషన్ వద్ద జరుగుతున్నటువంటి పనులను పరిశీలించడం జరిగింది. గడ్డ ఎక్స్ రోడ్డు శాశ్వత బస్ స్టేషన్ కోసం పరిశీలన చేయడం జరిగింది.

## బిఆర్ఎస్ తోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే నర్సాపూర్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సత్యం గౌడ్ , 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సునీత బాల్ రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆయా వార్డుల్లో ముమ్మరంగా పర్యటించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఆ పార్టీలకు ఓటు వెయ్యొద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే నర్సాపూర్ అభివృద్ధికి తనవంత సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సర్పంచులు మధుకర్ రెడ్డి కర్ణాకర్ బిక్షపతి రవి ఉన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్ జోగేశ్వర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమదూర్ గ్రామంలో బోర్ మోటార్ చెడిపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందంటూ ఆవేధన వ్యక్తం చేస్తూ కాలనీవాసులు ఫిర్యాదుతో స్పందించిన గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ వెంటనే కొత్త బోరు మోటార్ తెప్పించి మరమ్మత్తులు చేయించి, ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు మహేష్, వాటర్ మెన్ నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఒడ్నాల శ్రీనన్న గెలుపును కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

## 16న నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 16 వ తేదీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజయ్య తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు.క్రీడాకారులు ఆధార్ కార్డు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో హాజరుకావాలని సూచించారు.వివరాల కోసం ఎస్‌జీఎఫ్ మండలం కార్యదర్శి తాండ్ర ప్రణయ్ (09618336976), పీడీ లు వెంకటేష్ (09959779827), శ్రీవాణి, సత్యనారాయణ 9396540067 లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, వెంకటేష్. విష్ణు, మధుకర్, హరికృష్ణ, రాజేందర్, ప్రశాంత్, సదానందం, సత్యం, అజ్జు, కుమార్, శ్రీవాణి, సంధ్య, సరోజ, మణిమాల, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా ఓట్లు అభ్యర్థించిన మిట్టపల్లి ప్రవీణ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పురపాలక పోరులో భాగంగా పట్టణంలోని నాలుగో వార్డ్ లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మిట్టపల్లి ప్రవీణ్ ఎన్నికల బరిలో నిలిచారు.సామాజిక సేవకుడిగా గుర్తింపు ఉన్న మిట్టపల్లి ప్రవీణ్ గెలుపు దిశగా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలో తన ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహించారు.జాతీయ రహదారి పక్కన గల టీ స్టాల్ లో చాయ్ పెడుతూ ఓటర్ల చూపును ఆకర్షించారు. అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ తాను రాజకీయాలతో సంబంధం లేకుండానే ఆపదలో ఉన్నవారికి తనకు తోచిన విధంగా ఎల్లవేళల సాయ సహకారాలు అందించానని అన్నారు. నాలుగో వార్డ్ ఓటర్ మహాశయులు తనని కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని గతంలో లేని విధంగా నాలుగవ వార్డు అభివృద్ధి చేసి చూపుతానని ఓటర్లకు మాట ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ తోపాటు బిజెపి శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇటీవలే నూతనంగా ఎన్నికైన మల్లాపూర్ లయన్స్ క్లబ్ చైర్మన్ రేవెల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన నూతన లయన్స్ క్లబ్ పాలకవర్గాన్ని జువ్వడి అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం / గజ్వేల్:**మల్లన్న సాగర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గౌరపు స్వామి, షరీన్ బేగం, నర్సింహారెడ్డిలకు మద్దతుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డిలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడనుండగా, సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలన కొనసాగిస్తూ, పేదల అభ్యున్నతి లక్ష్యంగా వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సన్న బియ్యం అందజేత, రేషన్ కార్డుల పంపిణీ వంటి ప్రతిష్టాత్మక పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. గజ్వేల్ మున్సిపల్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి నుండి అభివృద్ధి పనులు, అధిక నిధులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల్లో... హరీష్ రావు ప్రచారాన్ని అడ్డుకున్న నిర్వాసితులు





**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముంపు గ్రామాలలో మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నిర్వాసితులు పరస్పరం చెప్పులు విసురుకోవడం, ఒకరినొకరు నెట్టుకోవడం, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచార వాహనాన్ని ధ్వంసం చేయడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పరిస్థితి తీవ్ర రూపం దాల్చుతుండడంతో మాజీ మంత్రి హరీష్ రావు అక్కడి నుండి తూప్రాన్ వెళ్లిపోగా, సమాచారం అందుకున్న గజ్వేల్ ఏసీపి నర్సింలు నేతృత్వంలో పెద్ద ఎత్తున పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో నిర్వాసితులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. సర్వం కోల్పోయిన తమకు జరిగిన నష్టాన్ని పూడ్చాలని డిమాండ్ చేస్తూ కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అరచేతిలో వైకుంఠం చూపి తమను బిఆర్ఎస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ముంపు బాధితులు తమ ఆక్రోశాన్ని వెళ్ళగక్కారు. సమాచారం అందుకున్న సమీప ప్రాంతాల ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సుమారు మూడు గంటలపాటు ఏటిగడ్డ కిష్టాపూర్ చౌరస్తాలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే ఏసీపి రవీందర్ నేతృత్వంలో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నిర్వాసిత గ్రామాల ప్రజలను అక్కడి నుండి పంపించేశారు. అయితే గ్రామాల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉండడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ సెలవు

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**రెండవ సాదారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్బంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11(బుదవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల11 న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్ ,నారాయణఖేడ్, జిన్నారం, అందోల్ జోగిపేట ,ఇస్నాపూర్ ,ఇంద్రేశం ,గడ్డిపోతారం ,గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలుకు పబ్లి క్ హాలిడ్ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబందిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలు ,వ్యాపార సంస్థల (పర్మ్ములలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు ను వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పంబందిత యజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఎన్నిక ల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు,విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడ సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు ఫిబ్రవరి (గురువారం) లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 శుక్రవారం రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రతి ఓటరు తప్పని సరిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

## ఓటమి భయంతో... అరాచకాలు చేస్తున్న కాంగ్రెస్

ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

**ప్రజాపక్షం /గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు అరాచకాలు సృష్టిస్తున్నట్లు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ పట్టణ శివారులోని ముంపు గ్రామాల్లో తాము గెలవలేమనే భయంతో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగు అడ్డుకొని గొడవ సృష్టించినట్లు విమర్శించారు. పోలీసుల అనుమతితో బిఆర్ఎస్ సమావేశాలు ఏర్పాటు చేయగా, అక్కడికి చేరుకున్న కొందరు కాంగ్రెస్ సానుభూతిపరులు మద్యం మత్తులో సభను అడ్డుకొనే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. అయితే పోలీసులు సైతం వారికి పరోక్షంగా మద్దతు తెలిపినట్లు ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా గజ్వేల్ మున్సిపల్ లో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. అయితే నిర్వాసిత గ్రామాల ప్రజలకు అప్పట్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్ చారి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తోడేటి నర్సింలు, కృష్ణ గౌడ్, దేవి నర్సింలు, చిరబోయిన సాయిలు, గట్టు చంద్రం, తాడెం అనిల్ బాబు రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి వర్ధంతి



**ప్రజాపక్షం/పాపన్నపేట:**మెదక్ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పట్లోళ్ల నారాయణరెడ్డి 26వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వారి స్వగ్రామమైన యూసుఫ్‌పేట లో సమాధి వద్ద వారి తనయుడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి . ఘన నివాళులర్పించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పట్లోళ్ల నరేందర్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ కర్చర్ల నర్సింలు గౌడ్, ఎఫ్ ఎస్ సి ఎస్ కొత్తపల్లి మాజీ డైరెక్టర్ వెంకోబా, ఎఫ్ఎస్ సి స్ మాజీ డైరెక్టర్ పంతులు కిషన్, గాంధారిపల్లి భుజంగ రెడ్డి, పిఆర్‌టియూ పత్రిక సంపాదవర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, నాయకులు వశిష్టు రెడ్డి, గోపాల్, నర రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామటౌన్:** ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జేసి పింకేష్‌కుమార్, ట్రైనింగ్ నోడల్ అధికారిణి మాధురీ షా అన్నారు. జిల్లాలో రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా పారదర్శకంగా చట్టబద్దంగా నిర్వహించేందుకు గాను పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై ఎన్నికల విధులలో పాల్గొనే పీవో, ఏపీవోలకు శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే సాధరణ సమస్యలు, వాటి పరిష్కార విధానాలపై కూడా అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తి అవగాహనతో నిష్పక్షపాతంగా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్‌లు, ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

## దాచారం కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరధిలోని దాచారం శివారు నుండి గౌరవెళ్ళి వెళ్ళు కెనాల్ కాల్వలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.మృతుడు గత రెండు రోజుల నుండి గాగిళ్ళాపూర్ గ్రామ శివారులోని హెచ్‌పి పెట్రోల్ పంపు ముందు తిరిగినట్లు పంపు సీసీ ఫుటేజ్‌లో ద్వారా తెలిసిందని. పంపు సిబ్బంది కూడా గమనించినట్లు సమాచారం. మృతుడికి సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగి చెవులు పెద్దగా కోల ముఖం బట్టతల వెనుక భాగంలో కొన్ని వెంట్రుకలు నలుపు తెలుపు డబ్బాలు కలిగిన ఫుల్ టీషర్టు,నల్లని పాయింట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృత దేహన్ని గుర్తింపుకై కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి మార్చురికి తరలించినట్లు ఎవరైనా గుర్తు పట్టినట్లయితే సిద్దిపేట రూరల్ సిఐ నెం.8712667320, బెజ్జంకి ఎస్ఐ నెం.8712667455 లకు తెలియజేయాలని తెలిపారు.

## నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మాదంశెట్టి వేణుమాధవ్ అత్త కందుకూరి శశిరేఖ మృతిచెందగా శనివారం ఆమె మృతదేహానికి బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి, కామారెడ్డిగూడెం సర్పంచ్ రవి, అధికార ప్రతినిధి హనుమంతు, సీతారాంపురం సర్పంచ్ వెంకన్న, వార్డు మెంబర్ హరీష్, సీనియర్ నాయకులు వీరచారి, వీరన్న, పాషా, యాకూబ్ పాషా, తదితరులు నివాళులు అర్పించారు.